నేటి దినపత్రిక సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 25 అక్టోబర్ 2024 | పేజీలు 8

## వీఆర్ మున్సిపల్ కళాశాలను సందర్శించిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వీఆర్ మున్సిపల్ జూనియర్ కళాశాలను గురువారం నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి జయ వర్ధన్ సందర్శించారు. అక్కడి అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాల నిర్వహణ సౌకర్యాలు వంటి అన్ని విషయాలను తెలుసుకున్నారు. అదేవిధంగా కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, నగరపాలక సంస్థకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉన్నా.. మేయర్ తన దృష్టికి తీసుకురావాలని కోరగా, అప్పుడు విద్యార్థులు తాగునీరు సమస్య కొంత ఇబ్బందిగా ఉందని మేయర్ దృష్టికి తీసుకుని వచ్చారు. వెంటనే సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధికి

## రూ.లక్ష విరాళం




### గూడూరు నారాయణ ఇంజనీరింగ్ విద్యార్థులకు

# ప్రపంచవ్యాప్త గుర్తింపు



- అంతర్జాతీయ రోడ్ మ్యాప్ స్పేస్ ఆర్ట్ పోటీలో విజేతలుగా నారాయణ విద్యార్థులు
- విద్యార్థుల్ని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి
- తమ సంతోషాన్ని పంచుకున్న విజేతలు

*నెల్లూరు, మేజర్‌న్యూస్ :*



తిరుపతి జిల్లా గూడూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులకి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించింది. 44 మంది విద్యార్థులు తమ ఆలోచనలను కళారూపంలో పెయింటింగ్స్ రూపంలో గీయడం ద్వారా నేషనల్ స్పేస్ సొసైటీ వారు నిర్వహించే అంతర్జాతీయ రోడ్ మ్యాప్ స్పేస్ ఆర్ట్ పోటీకి సమర్పించారు. ఈ ప్రపంచ స్థాయి పోటీలో కేవలం 25 విజేతలు ఉంటారు. అందులో 15 విజేతలు నారాయణ సంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ 15 మందిలో ముగ్గురు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరుకు చెందిన గేయామృత పోలూరు, మునిసాయి కిరణ్ వేలూరు, కావ్య కావడం విశేషం. ఈ సందర్భంగా విజేతల్ని రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఇంకా

-మిగతా 2లో

### నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు

## పశుగణన



జిల్లాలో ఈనెల 25వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు పశుగణన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. వివరాలు 02లో

### నేషనల్ హైవేను పరిశీలించిన

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ప్రజల నుండి నేషనల్ హైవే సమస్యలు స్వీకరణ**




ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్.. నేషనల్ హైవే అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి నేషనల్ హైవే డ్రైన్లు, హైవే రోడ్డు పనులను పర్యవేక్షించారు.

### తండ్రి ఆశయ సాధన కోసమే

## ప్రత్యక్ష రాజకీయాల్లోకి షర్మిల

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి**




జన్మనిచ్చిన తల్లిని, తోడబుట్టిన చెల్లిని బ్లాక్ మెయిల్ చేసి వైఎస్ జగన్ పది జన్మల పాపాలను మూటగట్టుకున్నాడని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

### పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో

# అనుమతులు జారీ చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆనంద్**



*నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :*

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పీఎంఈజీపీ రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల నిర్వాహకులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని పత్రాలు సమర్పించి అనుమతుల కోసం దరఖాస్తులు

-మిగతా 2లో

### "ఒక్కో మద్యం దుకాణానికి..

# రూ.5 లక్షలు వసూలు

**మాజీ మంత్రి కాకాణి ఆరోపణ**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

పార్టీ నేతల పేరుతో ఒక్కో లిక్కర్ షాపుకి రూ.5 లక్షల చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 శాతం వాటా కార్యకర్తల పేరిట వసూళ్లు వసూలు చేశారని చెప్పారు. బెల్ట్‌షాపుల ఆక్షన్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. నియోజకవర్గంలో 300 బెల్ట్ షాపులకు అనుమతి ఇచ్చారని, నెలకు ఒక్కో షాప్‌కు రూ.15 వేలు వసూలు చేయడానికి నిర్ణయించారని తెలిపారు. కూల్‌డ్రింక్ షాపుల వాళ్ళు నెలకు రూ.30 వేలు ఇవ్వాలని ఫిక్స్ చేశారని పేర్కొన్నారు. పారదర్శకమైన కరప్షన్‌కి సోమిరెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. బెల్ట్ షాపులు, లిక్కర్ షాపులు మీద ఉన్న ధ్యాస.. సోమిరెడ్డికి ప్రజల మీద లేదని చెప్పారు. ఏపీలో

-మిగతా 2లో

# సీఎం సహాయ నిధికి రూ.లక్ష విరాళం

## సీఎం చంద్రబాబుకు చెక్కు అందించిన ఏపీ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వరద బాధితులను తమవంతు ఆదుకోవాలన్న లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక లక్ష రూపాయల చెక్‌ను సీఎం చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు సమాజం మీద ప్రేమ, బాధ్యత, నిబద్ధత ఉందన డానికి మరొక నిదర్శనమే. బుధవారం సాయంత్రం వెలగపూడిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఏపీ కట్వ వ్యవస్థాపకులు కొల్లా నారాయణరావు, వ్యవస్థాపక అధ్యక్షులు ఫణీంద్ర, వ్యవస్థాపక ఉపాధ్యక్షులు చెన్నకేశవుల రమేష్‌బాబు, అధ్యక్షులు హరిదాసుల లీలా మాధవరావు, ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి బంగారాజు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పోతంశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు కమతం సుబ్బారావు, మగతాల శ్రీనివాసరావులు స్వయంగా కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల విరాళ చెక్కును అందజేశారు. కాపు ఉపాధ్యాయ భవన్ నిర్మాణానికి అమరావతిలో కొనుగోలు పద్ధతిలో స్థలాన్ని ఇవ్వాలని, సదరు భవనాన్ని నిర్మించి కాపు బలిజ ఒంటరి కులాల విద్యార్థుల భవిష్యత్తుకు నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వారు ముఖ్యమంత్రికి విన్నవించారు. కాపు, బలిజ, ఒంటరి, తెలగ విద్యార్థుల భవిష్యత్తు కోసం గతంలో అమలు చేసిన ఈబీసీ 5శాతం కోటాను పునరుద్ధరించాలని కోరారు. కాపు, బలిజ ఉప కులాలలోని విద్యార్థులకు వారి తండ్రి రికార్డుల, పాఠశాల రికార్డుల పరంగా ఉన్న కులాల మేరకు కుల ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా కాపు బలిజ ఉపకులాల కుల ధృవీకరణ పత్రాల సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిం చారు. ముఖ్యమంత్రిని కలవడానికి సహకరించిన మునిసిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేషీ సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కట్వ జిల్లా ప్రతినిధులు పార్లపల్లి నాగేశ్వరి, దోర్నాల రామ్మోహన్, అమ్మిరిశెట్టి హజరత్తయ్య, పాపిశెట్టి నరసింహులు, గునుకుల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయండి





## కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 27వ డివిజన్ రిత్విక్ ఎన్ క్లేవ్ ప్రాంతంలోని పార్కును కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్థానిక పార్కుకు సమీపంలో ఉన్న నగర పాలక సంస్థ ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులో తేవాలని సూచించారు. అనంతరం గాంధీ నగర్ పార్కు, పినాకినీ అవెన్యూ పార్కు, వేప దొరువు, బాలాజీ నగర్ పార్కులను కమిషనర్ సందర్శించారు. అన్ని పార్కులను అభివృద్ధి చేసి, అవసరమైన వాటిలో ప్రహరీ గోడలు, గేట్ల నిర్మాణాలు చేసి వాచ్ మెన్ లను నియమించాలని కమిషనర్ సూచించారు. పార్కులలో చిన్నపిల్లలకు ఆహ్లాదాన్ని అందించే మొక్కలు, పచ్చదనం, విద్యుత్ వెలుగులు, ఫౌంటైన్లు, అన్ని క్రీడా వసతులతో పాటు, వ్యాయామ సామగ్రిని కూడా ఏర్పాటు చేయాలని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా గాంధీ నగర్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గుర్తించిన కమిషనర్ సంబంధిత సూపర్ వైజరు, ఇన్‌స్పెక్టర్, కార్యదర్శులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ముత్తుకూరు రోడ్డు కూడలి ఫ్లై ఓవర్ కింద పచ్చదనాన్ని పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మినీ బైపాస్‌లోని నుడా పార్కులో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. పార్కును ఆక్రమించుకుని కట్టిన శాశ్వత తాత్కాలిక నిర్మాణాలను తొలగించి ప్రజలకు అందుబాటులో తేవాలని కమిషనర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ రామ్మోహన్ రావు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య

## అయ్యప్ప గుడి సెంటర్లో ఘటన - కేసు నమోదు చేసిన వేదాయపాలెం పోలీసులు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలోని అయ్యప్ప గుడి సెంటర్ సమీపంలో ఒక యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఇందిరమ్మ కాలనీకి చెందిన ముక్తియార్ (45) అలియాస్ మోటు అనే వ్యక్తి అయ్యప్ప గుడి సమీపంలోని సిద్దయ్య బిరియాని సమీపంలో ఉన్న ఆటో షెడ్లో పని చేస్తున్నాడు. ఆటో షెడ్ యజమాని అతి కిరాతంగా మోటును హత్య చేసినట్లు సమాచారం. సమాచారం అందుకున్న వేదాయపాలెం సీఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. నిందితుడు పరార్‌లో ఉన్నాడని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కిషోర్ కుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా మోటుపై అనేక కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో

# అనుమతులు జారీ చేయాలి



(మొదటి పేజీ తరువాయి)

చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏయే శాఖల పరిధిలో ఎన్ని దరఖాస్తులు ఎంతకాలం నుంచి పెండింగ్‌లో ఉన్నాయో పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. గోల్డ్, ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టిసారించాలన్నారు. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పీఎంఈజీపీ రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఏపీఐఐసీ జెడ్ఎం శేఖర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డీటీసీ చందర్, ఏపీఎంఐపీడీ శ్రీనివాసులు, ఆర్డీవో అనూష, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## ఒక్కో మద్యం దుకాణానికి రూ.5 లక్షలు వసూలు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ట్ అఫ్ కరెప్షన్‌గా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి మారారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీ దగుల్బాజీ సోమిరెడ్డి.. నియోజకవర్గంలో ఆఫీస్ నిర్వహణ కోసం రూ.45 లక్షలు వసూలుకు ఒప్పందం చేసుకున్నారన్నారు. నా ఆరోపణలపై దమ్ముంటే సోమిరెడ్డి విచారణకు సిద్ధమా ? అని సవాల్ విసిరారు.

## గూడూరు నారాయణ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే సహచర విద్యార్థులు, కళాశాల సిబ్బంది, బోధనేతర సిబ్బంది, కళాశాల మేనేజ్ మెంట్ అభినందించారు. విజేతల పెయింటింగ్స్ ని అక్టోబర్ 26,27 తేదీలలో.. ఫ్లోరిడా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో జరగబోయే స్మాల్శాట్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్' ఏఎంఎఫ్ సెంటర్ ఫర్ స్పేస్ ఎడ్యుకేషన్, కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు పశుగణన




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 25వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు పశుగణన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ రూపొందించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. పశు గణన సిబ్బంది నెల్లూరు జిల్లాలోని ప్రతి గడపకు వచ్చి విషయసేకరణ గావిస్తారని, మీ ఇంటికి వచ్చే విషయ సేకరణదారులకు పశువుల సమగ్ర సమాచారం అందించాలని కోరారు. పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ.. పశుగణన భారతదేశం అంతటా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందన్నారు. సాధారణంగా అన్ని సాధు జంతువుల యొక్క వివరాలు అనగా గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు, కుందేళ్లు, పక్షిజాతులైన కోళ్లు, బాతులు, ఇతర పెంపుడు జంతువుల వివరాలు గణన చేస్తారన్నారు. కావున మీ ఇంటికి వచ్చే విషయ సేకరణదారునికి మీ పశువుల, పెంపుడు జంతువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశు సంవర్ధకశాఖ పథకాల రూపకల్పనకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు సోమయ్య, నాగమణి, రామచంద్రారెడ్డి, మంజునాథ్ సింగ్ పాల్గొన్నారు.

# తండ్రి ఆశయ సాధన కోసమే రాజకీయాల్లోకి వచ్చిన షర్మిల



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి. జన్మనిచ్చిన తల్లిని, తోడబుట్టిన చెల్లిని బ్లాక్ మెయిల్ చేసి వైఎస్ జగన్ పది జన్మల పాపాలను మూటగట్టుకున్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి నెల్లూరు నగరంలోని స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్లో గురువారం విలేకరుల సమావేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్తి కోసం తల్లి, చెల్లినే బ్లాక్ మెయిల్ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి క్షమించరాని తప్పు చేశాడన్నారు. వైయస్ షర్మిలను పొలిటికల్‌గా సరెండర్ చేసుకోవడానికే జగన్ బ్లాక్ మెయిలింగ్లకు పాల్పడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు.సొంత తండ్రినే ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరికించిన సుపుత్రుడికి తల్లి, చెల్లిని మోసం చేయడం ఒక లెక్కా కాదన్నారు. సరస్వతీ పవర్ అండ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆస్తులను భారతి పేరుతో సొంతం చేసుకోవాలనుకునే కుట్రలో భాగంగానే వైయస్ షర్మిలపై ఆస్తుల పంపకం అడుగుతోందని ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. తల్లి, చెల్లికి ఇచ్చిన ఆస్తులకు సంబంధించిన గిఫ్ట్ డీడ్ లను రద్దు చేయమని నిన్న ఎన్‌సీఎల్‌టీకి ఫిర్యాదు చేయడం ఎంతవరకు న్యాయమో ఆయనే చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్ కుటుంబం ఆస్తుల వివాదాల విషయాన్ని ప్రశ్నించే అర్హత ప్రజలకు లేకున్నప్పటికీ, జగన్మోహన్ రెడ్డి క్రూర మనస్థత్వం గురించే మాట్లాడే అర్హత ప్రతి ఆంధ్రుడుకి ఉందన్నారు. ఓట్ల కోసం నా తల్లి, నా చెల్లి, నా అక్క, నా తండ్రి, నా అన్న అంటూ రాజకీయ ప్రస్థానం సాగించిన వైయస్ జగన్ సొంత తల్లి, చెల్లికి మాత్రం ద్రోహం చేసేందుకు ఏమాత్రం ఆలోచించడం లేదనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. పొలిటికల్‌గా సరెండర్ కావాలని సొంత తల్లి, చెల్లినే బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి క్రూరమైన చేష్టలు, మోసాన్ని భరించలేక ఆయన తల్లే కుమార్తె షర్మిలమ్మ వైపు మొగ్గు చూపిందన్నారు. ప్రజల ఆస్తులను అక్రమంగా దోచుకున్న జగన్మోహన్ రెడ్డికి తల్లి, చెల్లి విషయంలో మాత్రం మనస్సు ఒప్పడం లేదన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధీనంలో ఉన్న అంతా కూడా ప్రజల ఆస్తే అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తన కుటుంబానికి చేసిన ద్రోహాలకు, ఆయన క్రూరమనస్తత్వానికి అనేక ఉదాహరణలున్నాయన్నారు.ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు సంబంధం లేదంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును ఇరికించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తనకు పొలిటికల్ గా సరెండర్ కావాలని తల్లి, చెల్లికి నోటీసు ఇవ్వడాన్ని సభ్య సమాజం తొలగించుకున్న పరిస్థితి అన్నారు. ప్రజల సొత్తును కొల్లగొట్టి ఆస్తులు పోగేసుకుని దేశంలోనే రెండో స్థానంలో కొనసాగుతూ ఇప్పుడు తల్లి, చెల్లిని మోసం చేయడం బాధాకరమని అన్నారు. 2009లో భూములు పొంది 2015 వరకు పరిశ్రమను ప్రారంభించని కంపెనీకి ఎందుకు అనుమతులు కొనసాగించాలనీ ప్రశ్నించారు.

# వేములపాటి అజయ్ కుమార్ సేవలు అభినందనీయం



- టిడ్కో చైర్మన్ దంపతులకు జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సేవలు అభినందనీయమని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్- కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. బుధవారం మంగళగిరిలో వేములపాటి దంపతులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. వేములపాటి అజయ్ కుమార్ నిస్వార్థ సేవకుడని కొనియాడారు. ఇలాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారని కితావిచ్చారు. రాష్ట్రంలోని పేదలందరికీ పక్క గృహాలు అందించటమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదు అన్న కఠోర సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని నూనె మల్లికార్జున యాదవ్ చెప్పారు. భవిష్యత్తు తరాల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నడూ చూడలేదని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సారధ్యములో రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారబోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

### రైతుల పట్ల సానుకూలంగా

# స్పందించిన ఆర్ అండ్ బి, హైవే సిబ్బంది



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కావలి నుంచి ఉదయగిరి వరకు నూతనంగా నిర్మిస్తున్న నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో జలదంకి గ్రామానికి చెందిన రైతుల పొలాలకు సాగునీరు అందించే కాలువలు రోడ్డు నిర్మాణంలో కలిసిపోయాయి. ఈ క్రమంలో రైతులంతా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో రోడ్డు కాంట్రాక్టర్లకు ఆర్ అండ్ బి అధికారులకు చెప్పాలని గురువారం బ్రాహ్మణక్రాక మేజర్ వద్దకు వచ్చారు. అయితే అనివార్య కారణాలవల్ల ఎమ్మెల్యే పర్యటన వాయిదా కావడంతో అక్కడికి వచ్చిన రోడ్డు విస్తరణ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులకు జలదంకి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో రైతులు తమ బాధను అధికారులకు తెలియజేశారు. వరి పంట సాగు చేసే సమయం ఆసన్నమైందని బ్రాహ్మణ కాక మేజర్ వద్ద నుంచి తమ పొలాలకు వచ్చే పంట కాలువ రోడ్డు విస్తరణలో పోయిందని ప్రత్యామ్నాయం చూపాలంటూ రైతన్నలు కోరారు. సానుకూలంగా స్పందించిన కాంట్రాక్టర్లు, ఆర్ అండ్ బి డిఈ జెసిబితో కాలువ తీపిస్తామని ఈ పంటకు ఎలాగోలా సర్దుకోవాలని, వచ్చే పంట సాగు చేసే సమయానికి కల్వర్టులతో సహా నిర్మాణం చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. జలదంకి మూలకట్టల సెంటర్లో బైపాస్ రోడ్డుకు అండర్ బ్రిడ్జి నిర్మించాల్సిందిగా భాస్కర్ రెడ్డి మధు రెడ్డి అధికారులను కోరారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. తమ పొలాలకు పరిహారం చెల్లించకుండానే రోడ్డు నిర్మాణం చేశారని తమకు పరిహారం అందించాలంటూ పలువురు రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ ఆర్ అండ్ బి డి.నాగిరెడ్డి కన్సల్టెన్సీ శ్రీనాథ్‌రెడ్డి జలదంకి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రుణాల వసూళ్లపై దృష్టికేంద్రీకరించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పొదుపు సంఘాల్లో పని చేసే సీసీలు, వీవోఏలు, సంఘబంధ అధ్యకులు రుణాల వసూళ్లపై దృష్టికేంద్రీకరించాలని ఏపీఎం సయ్యద్ ఖాజారంతుల్లా పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. సంఘాల సభ్యులు తీసుకొన్న రుణాలు సకాలంలో చెల్లించి మరొకరికి రుణం అవకాశం కల్పించాలన్నారు. ప్రతినెలా సంఘ సమావేశాలు నిర్వహించి నివేదిక అందించాలన్నారు. సంఘాల్లో అర్హులైన సభ్యులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు మే నేజర్ బీ.శివకృష్ణ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీటిపై సమీక్ష మంత్రి నారాయణ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లిలోని అంజనాపురం కాలనీలో వాంతులు,విరేచనాలతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో మంత్రి పొంగూరు నారాయణ గురువారం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మృతి చెందిన వారు కలుషిత నీరు త్రాగడం వల్ల చనిపోయారా, వేరే కారణాలు ఉన్నాయా.. అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదన్నారు. స్థానికంగా ఉన్న బోర్లలో నీటిని విజయవాడ ల్యాబ్‌కు పరీక్షలకు పంపాలని ఆదేశాలుజారీ చేశారు. బోర్లను అన్నింటిని మూసివేసి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించిన్నారు. ఇద్దరు మృతి చెందడంతో పాటు మరో ఆరుగురు ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపిన కలెక్టర్. హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేయడంతో పాటు పారిశుద్య పనులు ముమ్మరం చేసినట్లు వెల్లడి. డ్రెయిన్‌లతో పూడిక యుద్ద ప్రాతిపదికన తొలగించడంతో పాటు మంచి నీటి బోర్లను అన్నింటిని తనిఖీ చేయాలన్నారు. అవసరమైతే ఇతర మున్సిపాల్టీల నుంచి సిబ్బందిని రప్పించాలన్న సాధారణ పరిస్థితి వచ్చే వరకూ మున్సిపల్, వైద్యారోగ్య శాఖ అధికారులు దగ్గరుండి పర్యవేక్షణ చేయాలన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో అభ్యసన, పఠన సామర్థ్యాలను పెంచేందుకు ఉ పాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవోలు మస్తాన్వలి. శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం పట్టణంలోని షబ్బీర్ కాలనీ ఉర్దూ, మండలంలోని అప్పసముద్రం ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మనబడి-మన భవిష్యత్తు పనులు, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, లియాఖత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న చెరుకూరులో జడ్పీ హైస్కూల్ తనిఖీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చిన్న చెరుకూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, పిఓఎస్ ఎస్ఏతో కలిసి జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని మౌలిక వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను డీఈఓతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సోమిరెడ్డి పై సోషల్ మీడియాలో..

# ఆరోపణలు చేయడం సరికాదు

**పొదలకూరు మండల టీడీపీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మేము మొదటి నుంచి అధికారులను రాజకీయ నాయకుల మాటలకు తలొగ్గి అక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూనే ఉన్నామన్నారు. కానీ అధికారులు ఆనాటి మంత్రి కాకాణి ఒత్తిళ్లకు తలొగ్గి ఈనాడు సస్పెండ్ అయ్యారన్నారు. మండలంలో పలు గ్రామాలలో మంత్రి ఆదేశాలతో వారి అనుచరులకు దొంగ పట్టాలు సృష్టించి పంచాలని చూశారు. వాటి మీద మేము కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందించి ఎనిమిది మంది తహసీల్దారులను పలు బృందాలుగా మండలంలోని గ్రామాలలో ఎంక్వయిరీ చేయించారని తెలిపారు. అది నిజమేనని జేసి నిర్ధారించడంతో బుధవారం అప్పటి తహసిల్దార్ ప్రస్తుతం అనంతసాగరం మండలంలో పనిచేస్తున్న వీర వసంతరావును సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అలాగే అంత ముందు తహసిల్దార్‌గా పనిచేసిన స్వాతి, ప్రసాద్, ఎస్ఐలుగా పనిచేసిన రహీం రెడ్డి, కరిముల్లాలు మంత్రి కాకాణి అక్రమాలకు బలి అయినారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ ఉత్తర్వులు రాగానే మాజీ మంత్రి కాకాణి సోషల్ మీడియాలో మా నాయకుడు సోమిరెడ్డి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత 15 సంవత్సరాల నుంచి నీ హయాంలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రస్తుతం మా ప్రభుత్వం వచ్చాక పొదలకూరులో మూడో, నాలుగో లేఔట్లు నిర్మిస్తుంటే వాటన్నిటికీ గవర్నమెంట్ నామ్స్ ప్రకారం అన్ని అనుమతులతో చేయమని ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెప్పామన్నారు. మీ హయాంలో 52 లేఔట్లు నిర్మిస్తే వాటికి ఎన్ని అనుమతులు ఉన్నాయో చెప్పాలన్నారు. అవినీతికి పాల్పడింది మీరా.. లేక మేమా తేల్చాలన్నారు. మీరు చేసిన పాపాలన్నీ పోవాలంటే కాశీకి పోయి గంగా స్నానం చేసి ప్రక్షాళన చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కొరీడ్ సంస్థ ఉపాధ్యాయులకు, వలంటీర్లకు అవగాహన




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి బాపూజీ నగర్‌లో ఎన్నో సంవత్సరాల నుంచి ఆర్.జైపాల్ ఆధ్వర్యంలో కొరీడ్ సంస్థ పేద ప్రజలకు అండగా ఉంటూ వారికి వృత్తి నైపుణ్యాలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారి కాళ్ళ మీద వారు నిలబడేందుకు ఈ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని గతంలో ఎంతోమంది విశ్లేషకులు తెలియపరిచినారు. అదే విధంగా పేద గిరిజన ప్రాంతాలలో ఉచితంగా విద్యా బోధన సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుంది. వారికి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యను విద్యార్థులకు ఏ విధంగా బోధించాలో ఏ విధంగా బోధిస్తే విద్యార్థులకు జ్ఞాపకం ఉంటుందో తెలియజేశారు. అలాగే గ్రామాల్లోని పెద్దలు ఈ కార్యక్రమానికి పాల్గొనలో విశేషం. ఈ కార్యక్రమంలో కొరీడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నకు అభినందనలు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావు మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ప్రసన్నకుమార్ రెడ్డి ఇంట్లో గురువారం కలిసిన ఆయన మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీడీవోని కలిసిన కేశవరం సర్పంచ్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ఎంపీడీవో బ్రహ్మయ్యను కేశవరం పంచాయతీ సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రహ్మయ్య జలదంకి ఎంపీడీవోగా ఇటీవల భాధ్యతలు చేపట్టగా జలదంకి మండలానికి చెందిన అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒక్కొక్కరుగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు స్ట్రోక్ ప్యాకేజ్



**▶ పొంగూరు రమాదేవి**

**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నారాయణ హాస్పిటల్లో వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా స్ట్రోక్ ప్యాకేజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగూరు రమాదేవి మాట్లాడుతూ.. గతంలో 50 సంవత్సరాలు పైబడిన తరువాత ఎక్కువగా ఈ స్ట్రోక్ బారిన పడేవారని, కానీ నేడు వయస్సుతో సంబంధం లేకుండా స్ట్రోక్ బారిన పడుతున్నారని, అందరూ ఆరోగ్యంగా అనందంగా ఉండాలనే ఆలోచనతో వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ కాంప్రహెన్సివ్ స్ట్రోక్ ప్యాకేజిని ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయమం చేయాలని ఇందుకోసం అవగాహన పెంపొందించేందుకు పోస్టర్ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డాక్టర్ ఎన్ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. మెదడులోని కొంత భాగానికి రక్తం సరఫరా కాకుండా అంతరాయం ఏర్పడినపుడు, ఆ భాగానికి ఆక్సిజన్, పోషక పదార్ధాలు అందకపోవడం వలన ఆ భాగములోని మెదడు కణాలు నిర్జీవమవడం వలన తత్సంబంధ శరీర భాగాలు పనిచేయకపోవడాన్నే స్ట్రోక్ అంటారని, గుండె పోటు లాగా బ్రెయిన్ స్ట్రోక్ కూడా ఒక అత్యవసర వైద్యస్థితి, స్ట్రోక్ లక్షణాలను సకాలంలో ముందుగా గుర్తించి సరైన చికిత్స లభిస్తే వ్యాధి తీవ్రత తగ్గుతుందని, ఇతర దుష్పరిణామాలు ఉండవని అన్నారు. పని ఒత్తిడి అధికంగా ఉన్నవారు, షుగర్, బీపీ సమస్యలతో బాధపడేవారు, 50 సంవత్సరాల పైబడిన వారు ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అక్టోబర్ 29న వరల్డ్ స్ట్రోక్ డే జరుపుకుంటారని, నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ సమాజ శ్రేయస్సు దృష్ట్యా అనేక అవగాహన కార్యక్రమాలను చేయడం జరుగుతుందని, గత సంవత్సరం రన్ నిర్వహించడం జరిగిందని, అలాగే ఈ సంవత్సరం కాంప్రహెన్సివ్ స్ట్రోక్ ప్యాకేజీని అందిస్తున్నామని, ఈ ప్యాకేజిలో ఉచిత న్యూరాలజిస్ట్ కన్సల్టేషన్తోపాటు ఎమ్మారై స్క్రీనింగ్ 3 టెస్లా 750, కరోటిడ్ డాప్లర్, లిపిడ్ ప్రొఫైల్, ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్, ఈసీజీ వంటి రూ.5వేలు ఖరీదైన పరీక్షలను కేవలం రూ.2500 లకే అందించడం జరుగుతుందని, ఈ స్ట్రోక్ ప్యాకేజి అక్టోబర్ నెల 29వ తేది నుంచి నవంబర్ 28వ తేది వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. న్యూరాలజిస్ట్ సూచించిన వారిని హాస్పిటల్ నందు అడ్మిట్ చేసుకుని ఆరోగ్యశ్రీ/ఈహెచ్ఎస్ ఇన్సూరెన్స్ ద్వారా ఉచిత చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ద్వారా 9640100555 నంబరుకు ఫోన్ ద్వారా సంప్రదించి అపాయింట్మెంట్ తీసుకున్న వారు ఉదయం 8.30 నిమిషాల లోపు సూపర్ స్పెషాలిటీ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్లోని హెల్ప్ డెస్క్ నందు తమ అపాయింట్మెంట్ను నిర్ధారించుకోవాలని, ఇందుకోసం తమవెంట ఆధార్ మరియు ఆరోగ్యశ్రీ/ఈహెచ్ఎస్ కార్డు తెచ్చుకొనవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్కాంత్, న్యూరాలజిస్ట్ డాక్టర్ అనూష, హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేను పరిశీలించిన ఎమ్మెల్యే

**▶ ప్రజల నుండి నేషనల్ హైవే సమస్యలు స్వీకరణ**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నేషనల్ హైవే అధికారులు, మండల రెవిన్యూ అధికారులతో సంయుక్తంగా కలసి దుత్తలూరు నుండి జలదంకి వరకు నేషనల్ హైవే డ్రైన్లు, హైవే రోడ్డు పనుల ప్రత్యక్షంగా పర్యవేక్షించి, ప్రజల వద్ద నుండి సమస్యలను స్వీకరించి, వారికి తగిన న్యాయం చేస్తారని తెలిపారు. అంతేకాకుండా రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు, స్థలములు కోల్పోయిన బాధితులకు కంపెన్సషన్ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనివార్య కారణాల వలన రాని యెడల సమస్యను పరిశీలించి, కంపెన్సషన్ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. నేషనల్ హైవే పనులను త్వరితిగతిన పూర్తి చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు, వింజమూరు, కలిగిరి, జలదంకి తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య సర్కిల్ వద్ద ఆక్రమణ తొలగింపు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక అన్నమయ్య సర్కిల్ ఎన్టీఆర్ పార్క్ వద్ద ఉన్నటువంటి ఆక్రమణలను గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. పార్క్ ఫుట్ పాత్‌ను ఆక్రమించి ఏర్పాటు చేస్తుకున దుకాణాలను అక్కడి నుంచి నగరపాలక సంస్థ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు.



# ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** నీటిపారుదల శాఖ అధికారులు ఇప్పటికైనా నిద్రలేచి, నిర్లక్ష్యం వదలి రైతుల కోసం పనిచేయాలని మండలం లోని చౌక చర్ల గ్రామానికి చెందిన రైతులు కోరారు. ఈ మేరకు మండలంలోని చౌకచర్ల గ్రామ చెరువు వద్ద గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 500 ఎకరాల విస్తీర్ణం కలిగిన చౌక చర్ల చెరువుకు 7 తూములు ఉన్నాయని, ఈ తూముల ద్వారా దాదాపు 4 ఎకరాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. అయితే గత రెండు సంవత్సరాల నుంచి చెరువు కు ఉన్న రెండు తూములలో నీటిని నియంత్రిం చే చెక్కలు దెబ్బతిన్నాయని వీటిని మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులు కోరినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఆ రెండు తుమ్మల కింద ఉన్న వరి సాగు పొలాల రైతు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. నీటిని నియంత్రించే చెక్కలు దెబ్బ తినటంతో చెరువులోకి వచ్చిన కొద్దిపాటి నీరు కూడా ఈ తిరుమల నీటిని నియంత్రించే చెక్కలు దెబ్బ తినటంతో చెరువులోకి వచ్చిన కొద్దిపాటి నీరు కూడా ఈ తూముల ద్వారా పంట పొలంలోకి చేరి పొలాలు నీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా చెరువుకు వచ్చే కాలువను కూడా పూడిక తీయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చెరువు కలుజు విషయంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహి స్తున్నారని వాపోయారు. దీనివల్ల చెరువు ఆయ కట్టు పరిధిలోని రైతులంతా తీవ్రంగా నష్టపోతు న్నామని ఆవేదన చెందారు. ఈ విషయాన్ని త్వరలోనే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి రైతుల కొరకు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన రాగయ్య, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, విజయ, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత పరీక్షలు




- సెంట్రల్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి
- మెడికవర్ హాస్పిటల్‌లో ప్రతి మంగళవారం రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత పరీక్షలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మెడికవర్ హాస్పిటల్ నందు మెడికవర్ క్యాన్సర్ వైద్య నిపుణులు, సెంట్రల్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ లో ప్రతి మంగళవారం రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత పరీక్షలు చేయడం జరుగుతుందంటూ ఈ అవకా శాన్ని నెల్లూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువారం మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో ప్రతి సంవ త్సరం అక్టోబర్ నెలలో ఇంటర్నేషనల్ బెస్ట్ క్యాన్స ర్ అవేనేస్‌ను గుర్తిస్తూ క్యాన్సర్ గురించి అవగా హన ఉండాలని ఈ మెసేజ్ అందరికీ చేరాలనే ఉద్దేశంతో అత్యంత అనుభవం కలిగిన అన్ని రకాల క్యాన్సర్ వైద్యనిపుణులు మీడియా ముందు కు రావడం జరిగిందని తెలిపారు. డబ్ల్యూహెచ్‌ఓ సెన్ సెక్స్ తీసుకుంటే సంఖ్యలు మనకి ఏమి చెబుతుందంటే ప్రతి ఎనిమిది మంది మహిళల్లో ప్రతి ఒక్కరికి క్యాన్సర్ రావడం జరుగుతుందని తెలిపారు. ఇదే కాకుండా కొన్ని అనామిక్స్ స్టాట టిక్స్ మనకు ఏమి చెబుతున్నాయంటే 1838 బ్రిలియన్ జనాభాలో క్యాన్సర్ ప్రతి సంవత్సరం రావడం జరుగుతుంది. రొమ్ము క్యాన్సర్ ఎందుకు వస్తుంది ఎలా వస్తుంది ఇలాంటి జాగ్రత్తలు తీసు కోవాలి దాని గురించి మెడికవర్ క్యాన్సర్ హాస్పిటల్‌లో సీనియర్ డాక్టర్లు అవగాహన ఇస్తు న్నారని తెలిపారు. క్యాన్సర్ గురించి వివరంగా తెలుసుకుని ఆ క్యాన్సర్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మెడికవర్ క్యాన్సర్ హాస్ప టల్లో విప్లవాత్మక క్యాన్సర్ వైద్య సేవ లభిస్తున్నా యని అన్నారు. భారతదేశపు మొదటి యుఎంఐ 550 డిజిటల్ ఫెటోసిటీ, 5నిమిషాల్లో క్యాన్సర్ నిర్ధారణ ఫోటోసిటీ స్కానింగ్ కొరకు పెద్ద నగరా లకు వెళ్ళవలసిన అవసరం లేదని తెలిపారు. దక్షిణ భారతదేశపు మొదటి హాల్సియన్ రేడియో థెరపీ, మిషన్ తక్కువ సమయంలో వేగవంత మైన, మెరుగైన చికిత్స ఆధునిక పద్ధతులలో రేడియో థైరఫీ,బ్రాకీ థైరఫీ, మయోగ్రఫీ, సిస్టో స్కోప్, ఇటువంటి లేటెస్ట్ టెక్నాలజీలతో వైద్యం దొరుకుతుందని తెలిపారు. అదేవిధంగా మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, రేడియేషన్ అంకాలజీ, పీడియాట్రిక్ అంకాలజీ, హేమటో అంకాలజీ, బోన్ మ్యారో ట్రాన్ ప్లాంట్ పెయిన్, పాలియేటివ్ కేర్, ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్, న్యూక్లియర్ మెడిసిన్ ప్లాస్టిక్ అండ్ రికన్ స్ట్రక్టీవ్ సర్జరీ, ఎంఆర్ఐ సదుపాయాలు కలవు. అదే విధంగా ఎన్ని రకాల క్యాన్సర్‌లు ఉన్నాయో వాటి గురించి వివరించారు. రొమ్ము క్యాన్సర్, తల, మెడ క్యాన్సర్, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఊపిరితిత్తుల క్యాన్సర్, బోన్ మారో క్యాన్సర్, కాలేయ క్యాన్సర్, బిఎంటి, అన్ని రకాల క్యాన్స ర్లకు సాధారణ లాపరోస్కోపిక్ శాస్త్ర చికిత్సలు పునర్నిర్మాణ శాస్త్ర జీకేలు కలవని తెలిపారు. కావున ప్రతి మంగళవారం జరిగే రొమ్ము క్యాన్సర్ ఉచిత పరీక్షలను నెల్లూరు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని అన్ని రకాల క్యాన్సర్ వైద్యుని పులులు కోరారు. అదే విధంగా మన శరీరంలో ఏమైనా గడ్డలు కనిపిస్తే హాస్పిటల్‌కి వెళ్లి పరీక్షలు చేసుకోవాలని క్యాన్సర్ రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ హెడ్ డాక్టర్ బిందురెడ్డి, కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జి.రంగరామన్, కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎన్ శ్రీవిద్య, కన్సల్టెంట్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎన్ అవినాష్, కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ పిజిఎస్ ఆర్ ప్రియ, డాక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలోకి దూసుకెళ్లిన కారు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** అతివేగంగా వస్తున్న కారు ముందు టైరు పంచర్ కావడంతో కాలువలోకి దూసుకెళ్లిన ఘటన గురువారం మండలంలోని పటేల్ నగర్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకు విడవలూరు నుంచి వావిళ్ళ గ్రామానికి వెళుతున్న కారు అతివేగంగా వస్తున్న సమయంలో ముందు టైరు పంచర్ అయింది. దీంతో అదుపు తప్పిన కారు పక్కనే ఉన్న కారులోకి దూసుకెళ్లింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు ట్రాక్టర్ సహాయంతో కాలువలకు దూసుకెళ్లిన కారును బయటకు తీసి అందులోని డ్రైవర్ను సురక్షితంగా రక్షించారు.

అతివేగమే ప్రమాదానికి కారణం



## పెనుబర్తిలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి లోని పెనుబర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో టీడీపీ నాయ కులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై అధికారులు గ్రామస్థాయి లో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. గ్రామస్థాయిలో జరిగే రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులు పాల్గొని, సమస్యలకు పరిష్కారం చూపుతారని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి లాజరస్, మండల పరిషత్ ఉపఅధ్యక్షుడు పల్లం రెడ్డి రవీంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, దినేష్ రెడ్డి, ఏలూరు శీనయ్య, సుమంత్‌రెడ్డి, జశ్వంత్ రెడ్డి, వాసు, రవి, ప్రసాద్, కేతి రమేష్ రెడ్డి, చల్ల సుధీర్, అలగల మల్లి, తాంద్ర పెంచలయ్య, పోలయ్య, నాగేంద్ర, పండయ్య, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిటింగ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి 10వ తరగతి విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సీహెచ్ అనంతలక్ష్మి ప్రారంభిం చారు. ఒకేషనల్ ట్రైనర్ అయినటువంటి గోళ్ళపాటి ఎజ్రా విద్యార్థినీ విద్యార్థులను బ్యూటీ పార్లర్, సెలూన్‌లకు తీసుకొని వెళ్లి అక్కడ ఉన్నటు వంటి ఫేషియల్, బ్లీచింగ్, త్రెడ్డింగ్, మెహందీ, మేకప్ విషయాల గురించి విద్యార్థులకు మేకప్ ఆర్టిస్ట్ జ్యోతి వివరించారు. విద్యార్థులకు ఉన్నటు వంటి ప్రశ్నలకు సమాధానలిస్తూ, ప్రాక్టికల్‌గా విద్యార్థులకు వివరించారు. ఈ ఒకేషనల్ కోర్సు వలన విద్యార్థినీ విద్యార్థులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ వారి కాళ్ళ మీద వాళ్ళు స్వశక్తిగా నిలబడేందుకు, వారు జీవితంలో ముందుకు సాగడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఎజ్రా, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని లక్ష్మి కుమారి, తెలుగు పండిట్ డాక్టర్ ప్రసాద్ బాలికలు పాల్గొన్నారు.

## అప్పారావుపాలెం, బట్టేపాడుల్లో పొలంపిలుస్తోంది



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం, బట్టేపాడు గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అతిథిగా పాల్గొన్న ఏడీఏ వి.దేవసేనమ్మ వరి విత్తనాల రకాలు, విత్తనం శుద్ధి, నారుమడి పెంపకం, ఎరువుల వినియోగం, తెగుళ్లు, సస్యారక్షణ గురించి రైతులకు వివరించారు, మండల వ్యవసాయాధికారి కె. కిషోర్ బాబు సబ్సిడీ విత్తనాలు, ఈ క్రాప్ నమోదు, రబీ సీజన్‌కు వరి విత్తనం రకాలు, తదితరాలను వివరించారు. ఈ సందర్భంగా ఏడీఏ దేవసేనమ్మ రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఈ క్రాప్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు డి.అర్చన, ఏ.ఝాన్సీ రాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు కృషి : సీఈఓ జగదీష్ పటేల్

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆదాని కృష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు, కార్మికుల, ఆరోగ్య పరిరక్షణకు అదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. గురువారం అదాని కృష్ణపట్నం పోర్ట్ లాజిస్టిక్స్ వర్క్‌షాప్‌లో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ.. పోర్ట్ ఉద్యోగులు, కార్మికులు, ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపులో నిర్వహించడం వలన వారిలో ఉండే ఆరోగ్య సమస్యలను ముందుగా తెలుసుకొని అవసరమైన చికిత్సలు చేయించుకునేందుకు వీలు కలుగుతుంది అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మెగా వైద్య శిబిరం నెల్లూరు అపోలో హాస్పిటల్ అదాని మెడికల్ సెంటర్ డాక్టర్లు డాక్టర్ శ్రీవర్ష్, డాక్టర్ వీర రాఘవ, ఆధ్వర్యంలో సుమారు 362 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, మనీష్ దేవ్, లాజిస్టిక్ హెడ్ శ్రీధర్, వేణుగోపాల్ రెడ్డి, వివేక్ నారాయణ, మధుసూదన్, వేణు, మనోహర్ బాబు, వివిధ విభాగాలు హెచ్వోడీలు తదితరులు పాల్గొన్నారు.



# మండపంలో పశు వైద్య శిబిరం




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మండపం పంచాయతీలో సెల్‌ఎనర్జీ ఇండియా లిమిటెడ్, హీఫర్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా పశుసంవర్ధకశాఖ వారి సహకారంతో ఈ పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పశువులకు ఆరోగ్య పరీక్షలు, మందులు, మినరల్ మిక్చర్స్, కాల్షియం, లివర్ టానిక్స్, నట్టల మందులు పంపిణీ చేశారు. మొత్తం 62 మంది రైతులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథులు, పశుసంవర్ధక శాక అధికారులు డాక్టర్ మురళీకృష్ణ సహాయ సంచాలకులు, ముతుకూరు పశువుల డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ నరేష్ సెల్‌ఎనర్జి ఇండియా లిమిటెడ్ అధికారులు ఆశిష్ హీఫర్ ఇంటర్నేషనల్ అధికారులు డాక్టర్ గణేష్ నిపుణుల సహకారంతో శిబిరం విజయవంతంగా పూర్తయింది. ఈ పశువైద్య శిబిరం నందు పెద్ద పశువులు 408, సన్న జీవాలు 808, కోళు 815, కుక్కలు 1 వాటికి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగింది. తదనంతరం ట్రెవిస్పశువుల చికిత్స పరికరంగోల్లపాలెం గ్రామంలో నిర్మించబడింది, పశుసంవర్ధక శాఖ, సెల్మరియు హీఫర్ బృందం చేత ప్రారంభించబడింది. ఈ పరికరం జంతువులకు సురక్షితంగా వైద్య సేవలు అందించడంలో ఉపయోగపడుతుంది. సెల్ ఎనర్జీ లిమిటెడ్ మరియు హీఫర్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా చేపడుతున్న ఈ ప్రయత్నం.. నెల్లూరు జిల్లాలో గ్రామీణ రైతులకు పశుసంపద ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వారి జీవనోపాధిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

## విద్యార్థులకి ప్రపంచవ్యాప్త గుర్తింపు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా గూడూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులకి ప్రపంచ వ్యాప్త గుర్తింపు లభించింది. 44 మంది విద్యార్థులు తమ ఆలోచనలను కళారూపంలో పెయింటింగ్స్ రూపంలో గీయడం ద్వారా నేషనల్ స్పేస్ సొసైటీ వారు నిర్వహించే అంతర్జాతీయ రోడ్ మ్యాప్ స్పేస్ ఆర్ట్ పోటీకీ సమర్పించారు. ఈ ప్రపంచ స్థాయి పోటీలో కేవలం 25 విజేతలు ఉంటారు. అందులో 15 విజేతలు నారాయణ సంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ 15 మందిలో ముగ్గురు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరుకు చెందిన గేయామృత పోలూరు, మునిసాయి కిరణ్ వేలూరు, కావ్య కావడం విశేషం. ఈ సందర్భంగా విజేతల్ని రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే సహచర విద్యార్థులు, కళాశాల సిబ్బంది, బోధనేతర సిబ్బంది, కళాశాల మేనేజ్ మెంట్ అభినందించారు. విజేతల పెయింటింగ్స్‌ని అక్టోబర్ 26, 27 తేదీలలో.. ఫ్లోరిడా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో జరగబోయే స్మాల్శాట్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ ఏఎంఎఫ్ సెంటర్ ఫర్ స్పేస్ ఎడ్యుకేషన్, కెన్నెడీ స్పేస్ సెంటర్ లో ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.



## అధికారుల తీరుపై..
## మండిపడుతున్న స్థానిక ప్రజలు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం తూర్పుపూండ్ల శ్రీనివాస పద్మావతి మైన్స్‌లో అక్రమ మైనింగ్ పై గురువారం పోలీసులు దాడులు చేశారు. ఈ దాడులలో మూడు హిటాచీలు, రెండు జేసీబీలు, రెండు టిప్పర్లు స్వాధీనం చేసుకున్నారు. అయితే పట్టుకున్న పది నిమిషాల్లోని రెండు హిటాచీలను పోలీసులు వదిలేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజకీయ నాయకులు ఒత్తిళ్ళ వల్లే ఇలాంటి పనులు పోలీసులు చేస్తున్నారని గుసగుసలు.. పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాల్లో ఉన్న తెల్ల రాయిని పోలీసులు మైన్స్‌లోనే అన్లోడ్ చేయించారని, ఇది దేనికి సంకేతమని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్త పరుస్తున్నారు. సంబంధిత అధికారులు సైదాపురం మండలం పై ఓ కన్నేసి చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## నేటి నుంచి పశు గణన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** 21వ జాతీయ పశు గణన కార్యక్రమంలో ఉదయగిరి, దుత్తలూరు మండలాల్లో నేటి నుంచి వచ్చేఏడాది ఫిబ్రవరి 28 వరకు పశు గణన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉదయగిరి, దుత్తలూరు పశు వైద్యాధికారులు అనూష రాఘవేంద్రశర్మలు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందులో భాగంగా పశుసంవర్ధక శాఖా సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి పశువులు, కోళ్లు, కుక్కలు, ఇతర మాగజీవాలను నమోదు చేస్తారన్నారు. కావున పాడి రైతులు సహకరించాలని వారుకోరారు.

## పేద పిల్లలకు బట్టలు పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నందు పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు, హర్ష ప్రియ కుమార్తె షణ్ముఖ పార్వీ జన్మదినం పురస్కరించుకొని నేటి బాలలే రేపటి సేవకులు చిన్న నాటి నుంచే సేవ ఆలోచన సేవా భావం కలగాలని నగరం నందు 30మంది నిరుపేద కుటుంబంకు చెందిన పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవాటం జరిగిందన్నారు. అనంతరం పిల్లల మధ్య కేక్ కటింగ్ నిర్వహించి పిల్లలకు బట్టలు, వారికి తినుబండారాలు కిట్ అందించటం జరిగిందన్నారు. తల్లితండ్రులు ప్రతి ఒక్కరూ కూడా తమకు ఉన్నంతలో పిల్లల చేత సేవ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితుల్లో తోటి సభ్యులతో రక్తదానం చేయించడం, నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం, నగరంలోని మారుమూరు ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం ఇలా ఎన్నో కార్యక్రమాలు కొన్ని సంవత్సరాల నుంచి మా సంస్థ చేపడుతుందని ప్రజల ఆశీస్సులతో దాతల సహకారంతో మా పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ సేవా కార్యక్రమాల్లో ముందుకెళున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ అధ్యక్షులు ముని వెంకట సూర్య, సాయి రెడ్డి పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి మండలాల్లోని 34 సాగునీటి సంఘాలకు వచ్చేనెల 19, 20, 21వ తేదీల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు జలవనరుల శాఖ డీఈ కె.చంద్రమౌళి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయగిరి 11, సీతారామపురం 6, గండిపాళెం 17 సాగునీటి సంఘాలకు ఈ ఎన్నికలు జరుగుతాయన్నారు. సాగునీటి సంఘాల పరిధిలోని రైతుల వివరాలను తహసీల్దారు కార్యాలయంలో అందజేశామన్నారు. వారు ఆ వివరాలను పరిశీలించి ఈ నెలాఖరులోపు తమకు ఆందజేస్తారన్నారు.

## రీ సర్వేలో భూముల సమస్యలపై గ్రామసభ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రీ సర్వేలో వచ్చిన భూముల సమస్యల పట్ల దరఖాస్తులు స్వీకరణ-పరిష్కార కార్యక్రమం అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీన బ్రహ్మదేవం గ్రామ సచివాలయంలో గ్రామ సభను నిర్వహిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారులు నారాయణ, నాగరాజు సంయుక్తంగా గురువారం విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారులు మాట్లాడారు. ఉదయం 10గంటల నుంచి గ్రామ సభ ప్రారంభమవుతుందని తెలియజేశారు. రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. రైతులు భూముల సమస్యలను దరఖాస్తు రూపేన అధికారులకు ఇచ్చి పరిష్కారం పొందాలన్నారు. రైతులు గ్రామస్తులు ఈ గ్రామ సభకు సహకార ఇవ్వాలని కోరారు.

## జగన్ వల్ల అమరావతి రైతులకు కష్టాలు : మంత్రి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పొంగూరు నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అమరావతి రాజధాని రైల్వే ప్రాజెక్ట్‌కు కేంద్రం ఆమోదం తెలపడం శుభపరిణామం. 2017 నవంబరు 13న ఈ ప్రాజెక్టు కేంద్రానికి ఇచ్చాం.. గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడి ఈ ప్రాజె క్ట్‌ను పక్కన పడేసింది. ప్రతీ రాష్ట్ర అభివృద్ధికి వనరులు, మౌళికవసతులు ఎంతో అవసరం. సీఎం చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడు. ఎర్రు బాలెం నుంచి నంబూరు వరకూ అమరావతి మీదుగా 57 కిలోమీటర్ల మేర లైన్ 2245 కోట్లతో నిర్మాణం కానుంది. ఈ రైల్వేలైన్ వల్ల మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులకు కనెక్టివిటీ అవుతుంది. 4 ఏళ్ళలో దీనిని పూర్తి చేస్తామని రైల్వే శాఖ చెపితే.. సీఎం మూడేళ్ళలో పూర్తి చేయాలని అడిగారు. అమరావతికి సంబంధించి న్యాయపరమైన అంశాలు ఒకొక్కటిగా పూర్తి చేస్తున్నాం. జగన్ వల్ల అమరావతి రైతులు పడినన్ని కష్టాలు ఇంకెవరూ పడలేదు. అందుకే రైతుల సమస్యలపైనే ముందుగా దృష్టి సారించామన్నారు.

# వి.కోట పోలీస్ స్టేషను తనిఖీ చేసిన ఎస్పీ మణికంఠ

**- వి.కోట సూర్య దినపత్రిక విలేఖరి సురేంద్రబాబుపై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేస్తామని హామీ**



**వి.కోట మేజర్‌న్యూస్ :** వి.కోట పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు,ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ,విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా గరువారం జిల్లా ఎస్పీ మణికంఠ చందవోలు పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్టేషన్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు.రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి. డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాల పై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్,గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు,174 సిఆర్‌పిసి తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు,నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో సూర్య దినపత్రిక సురేంద్ర బాబుపై దాడి చేసిన నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. .పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు.స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్ ను,కేసు డైరీ, రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత,సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి,నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి,సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద,హెూటల్స్, లాడ్జిలు,లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి, పగల బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గు తాయని తెలిపారు.రౌడీ షీటర్ల కదలికలు మరియు కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని, దొంగతనాలు, గర్ల్ మిస్సింగ్, 174సి.ఆర్.పిసి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భూ వివాదాలు, పాత గొడవలు మొదలైన వాటిని లిస్ట్ అవుట్ చేసి ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బంది తో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది కి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## నడికుడి రైల్వే లైన్‌లో

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం

**- గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా**

**దక్కిలి మేజర్‌న్యూస్:** నడికుడి శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణంలో భూములు కోల్పో యిన రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా అన్నారు. గురువారం ఆయన మండలంలోని ఆల్లు రుపాడు, దేవునివెల్లంపల్లి, వెంబులూరు, మాధవాయపాళెం గ్రామాల్లో రైల్వే లైన్ నిర్మాణం జరిగే భూములకు నష్టపరిహారం అందించేందుకు గాను గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూములకు సంబంధించిన రికార్డులను స్థానిక రెవెన్యూశాఖ అధికారులతో పరిశీలన చేశారు. మొదట విడత కింద ఇప్పటికే భూములను గుర్తించారు. గురువారం నడికుడి రైల్వేలైన్‌కు సంబంధించి 105 ఎకరాల భూముల రికార్డులను ఆయన పరిశీలించారు. అంతేగాక రైతులు అధికారులు రెవెన్యూ రికార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాలు తీసుకొన్నారు. ఆయన వెంట మండల తహశీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## సోలార్ ప్లాంట్ పురోగతిపై సమీక్షించిన స్మార్ట్ సిటీ ఎండీ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్మార్ట్ సిటీ నిధులతో తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన ఆరు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో సమీక్షించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ అధికారులు, ఏఈకాం, నోవాటేల్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇచ్చిన గడువు కంటే ఎక్కువ సమయం అవుతున్నా ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి సోలార్ ప్లాంట్ శుభ్రం చేసి పనులు చేయాలని అన్నారు. స్మార్ట్ సిటీ అధికారులు, ఏఈకాం ప్రతినిధులు సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, డి.ఈ.లలిత, ఏఈకాం ప్రతినిధులు బాలాజీ, అనిల్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన జిల్లా జడ్జ్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు. జిల్లా జడ్జ్ ఆదేశాలు మేరకు గురువారం శ్రీకాళహస్తి పట్టణం ఆర్పిబిఎస్ జడ్పీ బాయ్స్ హై స్కూల్లో జరుగు మధ్యాహ్న భోజన పథకాన్ని 12వ వాదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తనిఖీ చేసి పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో వడ్డించు ఆహారంను రుచి చూసి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిరోజు జరుగు కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల అధ్యపకులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు. కోర్టు సిబ్బంది. పారా లీగల్ వలంటరీలు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- అధినేత ఆశయానికి అనుగుణంగా పని చేయండి**

**- తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చిన ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. తెలుగు తమ్ముళ్లకు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 26వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్న నేపథ్యంలో ఆయన దీనిపై గురువారం స్పందించారు. పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తుంచుకొని, గతం కంటే ఈసారి సభ్యత్వ నమోదును పెంచాలని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నూతన సభ్య త్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, రూ.100 లతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.10వేలు వర్తిస్తుందన్నారు. నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. టీడీపీ సభ్యత్వం తో ప్రతీ కార్యకర్తకు భరోసా ఉంటుందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, తమ అధినేత చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగు ణంగా నాయకులందరూ ఐక్యంగా పని చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే




**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న అన్ని డిపార్టుమెంట్ లలో పనిచేసే మహిళా ఉద్యోగులకు వారి విధినిర్వాహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా,సహచర ఉద్యోగులతో వేదింపులు లేకుండా చూడాల్సిన బాద్యత సంబందిత కార్యాలయాలలో పనిచేస్తున్న అధికార్లే మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి ఆద్వర్యంలో పనిచేస్తున్న రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ జెనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి,స్టేట్ అసోషియేట్ చైర్ పర్సన్ శ్రీమతి సైకం శివకుమారిరెడ్డి విజ్ఞప్తి చేసారు. గురువారం సాయంత్రం తిరుపతి కలెక్టరేట్‌లో ఏపిజెఏసి అమరావతి, తిరుపతి జిల్లా చైర్మన్ గోపినాథ్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఏపిజేఏసి మహిళా విభాగం చైర్ పర్సన్ పి. సంధ్యారాణి అధ్యక్షతన,జిల్లా మహిళా జెనరల్ సెక్రటరీ శ్రీమతి పద్మజ ఆద్వర్యంలో జరిగిన తిరుపతి జిల్లా స్థాయి ఉమెన్ ఎంప్లాయీస్ కమిటి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న స్టేట్ సెక్రటరీ జెనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగుల సమస్యలు పై ఏ ఒక్క జేఏసి నాయకులు ఉద్యమ బాటపట్టేందుకు ముందుకు రాకుండా వెనకడుగు వేసినప్పటికీ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యయ, కార్మిక, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలు,ఉమెన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం, ఉద్యోగులకు రావల్సిన భకాయిల కోసం 92 రోజులు ఉద్యమం చేసి ఉద్యోగులకు సంబందించిన ఆర్ధిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసింది ఒక్క ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాత్రమేనని విజయలక్ష్మి తెలిపారు. ఈసమావేశంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిధి ఏపిజేఏసి అమరావతి ఉమెన్ కమిటి స్టేట్ అసోషియేట్ చైర్ పర్సన్ శ్రీమతి సైకం శివకుమార్ రెడి మాట్లాడుతూ మహిళలను ఇబ్బందులను తెలియ పర్చేందుకు అన్ని జిల్లాకలెక్టర్స్ కార్యాలయాలలో షీ బాక్సులు ఏర్పాటు చేయించాలని,అలాగే ఉమెన్ ఉద్యోగులు పనిచేస్తున్న అన్ని కార్యాలయాలలో ఉమెన్ ప్రొటక్షన్ సెల్సులి ఏర్పటుచేయాలని, అన్ని కార్యాలయాలలో మహిళాఉద్యోగులకు కనీస వసతలు కల్పించేలా ఆయా డిపార్టుమెంట్లుకు చెందిన అధికార్లు బాధ్యతలు తీసుకొనేలా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్సును జిల్లా ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం ఆద్వర్యంలో కలసి విజ్ఞప్తులు చేస్తున్నామని సైకం శివకుమారి రెడ్డి అన్నారు.

**డివిజన్ స్థాయి ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం కమిటీలు ఎంపిక :** చిత్తూరు జిల్లాల్లో 4 డివిజన్లు తిరుపతి, శ్రీకాళహస్తి గూడూరు, సూళ్లూరుపేట డివిజనుల కమిటీలు ఉండగా తిరుపతి డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

టీడీపీ సభ్యత నమోదు..

# వందశాతం పూర్తి చేయాడమే లక్ష్యం

## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కావలి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ నమోదు కార్యక్రమాన్ని గురువారం స్థానిక గుర్రం నరసింహ పెట్రోల్ బంక్ వెనుకాల ఉన్న కళ్యాణ మండపంలో లాంఛనంగా ప్రారంభించారు. ఇక్కడ ఒక పండుగ వాతావరణాన్ని నెలకొందని చెప్పుకోవచ్చు కావలి నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అందరూ సమిష్టిగా కలిసి పనిచేసే అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వం నమోదు పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనుకొని ప్రమాదాల్లో కార్యకర్త మరణిస్తే సొంత వారే పట్టించుకోని ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు పెద్ద దిక్కుగా తమ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసాను కల్పించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చనిపోయిన కార్యకర్తకు ఎత్తుబడి కార్యక్రమానికి 10వేలు ఇవ్వడమే కాకుండా, ఐదు లక్షల భీమాని కూడా వారికి అందజేయున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు ముందుండి జయప్రదం చేయాలని తెలిపారు. రూరల్ మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, అన్నదాత మణి పాల్గొని మాట్లాడారు. కావలి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీని సాధించామని అలాగే అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని స్త్రీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెల్లరాయి ట్రాక్టర్లపై ఎస్ఐకి సవతి ప్రేమ

## అయిన వారికి రెడ్ కార్పెట్.. కానీ వారికి కేసులు బహుమానం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం ఎస్ఐ కాంతి కుమార్ తెల్లరాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారని అందరూ అనుకున్నా అది పొరపాటే.. గత మూడు రోజుల క్రితం తిప్ప వద్ద నుంచి రెండు ట్రాక్టర్లల్లో తెల్లరాయి అక్రమంగా తరలిస్తున్నారంటూ ఎస్ఐకి వచ్చిన సమాచారం మేరకు రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కి తరలించి మైనింగ్ వారికి రాయకుండా డైరెక్ట్‌గా కోర్ట్‌కి పెట్టారు. అయితే రెండు రోజుల క్రితం మరో ట్రాక్టర్‌లో తెల్లరాయి తరులుతుందన్న సమాచారంతో ఆ ట్రాక్టర్‌ను పట్టుకున్న ఎస్ఐ ట్రాక్టర్ యజమానితో సన్నిహితమో.. లేకుంటే మమ్ముల్లో తెలియదు కాని ఆ ట్రాక్టర్‌ను నేరుగా సంబంధిత తెల్లరాయి యార్డుకి పోలీస్ సిబ్బందిని పంపి రాయిని అన్‌లోడ్ చేపించి ట్రాక్టర్‌ని మాత్రమే స్టేషన్ ముందు చూపుడికి పెట్టాడు. దానిపై ఎటువంటి కేసు నమోదు చేయకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయిన వారు చేస్తే తప్పు కాదు. ఇంకా ఎవరైనా చేస్తే కేసులు మోపడం ఎంత వరకు సబబు తెల్ల రాయి ట్రాక్టర్‌ను పట్టుకొని నామ్ కా వాస్తుగా రాత్రిపూట వదిలేసిన ఎస్ఐ విలేకరులు ఫోన్ చేసి అడగగా మైనింగ్ రిలీజింగ్ ఆర్డర్ తెచ్చుకున్నారు నేను వదిలేసా అంటున్న ఎస్ఐ క్రాంతి కుమార్ అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు సైదాపురంపై ప్రత్యేక దృష్టి సారిస్తే ఇటువంటి ఎన్నో విషయాలు వెలుగులోకి వస్తాయని మండల ప్రజలు కోరుతున్నారు.

# శాంతియుత నిరసన తెలిపిన వైసీపీ నేతలపై కేసులా?



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అక్టోబర్ 10న భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావంగా కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో శాంతియుత నిరసన తెలిపిన పోలీసులు వైసీపీ నేతలపై కేసులు నమోదు చేయడం సరికాదని పేర్కొన్నారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 26 మంది వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి.. వారిని అరెస్టు చేసారంటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం సరి కాదన్నారు. రూరల్ ఎమ్మెల్యేని, ఆయన తమ్ముణ్ణి కలవాలంటూ కొందరు పోలీసులు మా నాయకులకి ఫోన్ చేయడం దారుణమని తెలియజేశారు. స్వార్థ రాజకీయాలు చేసే నేతలందరూ టీడీపీలోకి వెళ్లిపోయారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎటువంటి పరిణామాలనైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఈనెల 10వ తేదీన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలో ప్రజలు, భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న ఇసుక సమస్యపై నేడు (శుక్రవారం) ఉదయం గం.10:00లకు నెల్లూరు నగరంలో గల వీఆర్‌సీ సెంటర్ వద్ద ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు రావలసినదిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811, 9966 49 71 49

# అత్యంత వైభవంగా పోలేరమ్మ జాతర





**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సైదాపురం గ్రామ శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవం భాగంగా మూడవరోజు గురువారం శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవం ముగింపు శుభ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, గ్రామ పొంగళ్ళు, సంస్కృతి, మొదలగు కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని వారి యొక్క మొక్కులను తీర్చుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలను పొందారు. అనంతరం మూడవరోజు ముగింపులో భాగంగా సైదాపురం గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుంపవారిల్లిలో ఉచిత పశు వైద్యశిబిరం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దుంపవారిపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్లో భాగంగా గురువారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో చూడి పరీక్షలు, చూడి కట్టన్ని తిరిగి పొర్లుతున్న 64 పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 43 దూడలకు పరీక్షలు నిర్వహించి నట్టల నివారణకు మందులు తాపించారు. 66 పశువులు, 350 కోళ్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనం తరం ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఈవో శ్రీనివాసరావు, ఉదయగిరి ఏడీ శశిధర్, గండిపాళెం, పెద్దిరెడ్డిపల్లి వైద్యులు అనూష రాఘవేంద్రశర్మ, పశు సంవర్ధక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.